ఓంశ్రీసాయిరాం

# సత్యమే భగవత్స్వరూపం

*దివ్యాత్మస్వరూపులైన బాలబాలికలారా!*

సత్యమే భగవత్స్వరూపము. సిరిసంపదలు, భోగభాగ్యములు సత్యమును ఆశ్రయిస్తుంటాయి. యావత్ప్రపంచము సత్యమునే వరించుచున్నది. సత్యమనే పునాదులపై ధర్మమనే భవనము ఆధారపడి వుంటున్నది. కనుక, ప్రతిమానవుడు అనేక విధములైన ఆరాధనలు సలుపుచున్నప్పటికీ సత్యమే ప్రత్యక్ష దైవము. ఏ దేశమునందైనా, ఏ కాలమందైనా, ఏ వ్యక్తులందైనా సత్యము అత్యవసరము. సత్యమే లేకుండిన జీవితమే లేదు. ఇట్టి సత్యమును మానవుడు యీనాడు విస్మరించటం చేత ప్రపంచములో అనేకవిధములైన అల్లకల్లోలములు, అశాంతులు విజృంభించిపోతున్నాయి. సత్యమే సర్వులకు మాతృమూర్తి. అట్టి సత్యమునుండియే ప్రతి మానవుడు ఆవిర్భవించాడు.

సత్యంబునుండి సర్వంబు సృష్టించె
సత్యమందు నణగె సర్వసృష్టి
సత్యమహిమ లేని స్థలమేదొ కనుగొమ్ము
శుద్ధసత్వమిదియె చూడరయ్య!

సత్యధర్మములను విజయము వరిస్తుంది. భుజబలముగానీ, బుద్ధిబలమునుగానీ, ఆయుధబలములుగానీ. శస్త్రబలములుగానీ యేమాత్రమూ ఆ విజయము లెక్కచేయదు. ఇవన్నీ భౌతికమైనవి. ఇవన్నీ ప్రాకృతమైనవి. ఇవన్నీ అనిత్యమైనవి. నిత్యసత్యమైన సత్యధర్మములను మానవుడు ఈ జగత్తునందు అభివృద్ధి గావించటము మానవుని ప్రధాన సూత్రము.

*సత్యముయొక్క అంతరార్థములు*

హృదయములో ఆవిర్భవించిన తలంపులను వాక్కులో ఉచ్చరించి, వాక్కుతో చెప్పిన విషయమును చేతులతో ఆచరించటమే నిజమైన మానవత్వము. ఇట్టి ఏకత్వమైన తత్త్వమును మానవుడు గుర్తించుకోలేకపోతున్నాడు. సత్యమంటే చూచినది చూచినట్లు చెప్పటము, తలచినది తలచినట్లు చెప్పటము, అనుభవించినది అనుభవించినట్లు చెప్పటము... ఇదియే సత్యమని భావిస్తున్నారు. ఇది వ్యావహారిక సత్యమేగానీ నిజమైన సత్యము కాదు. చూచినది మరొకనిముషమునకు మారవచ్చు. ఇప్పుడు చెప్పినది మరొక నిముషములో మరొటిగా మారవచ్చును. ఒక వ్యక్తి డ్రామాలో రాజు వేషం వేశాడు. ఆ స్టేజిపై చూచినప్పుడు తాను కిరీటధారియై ఉంటున్నాడు. కానీ, తెల్లవారేటప్పటికి తాను సామాన్య మానవునివలె గోచరిస్తున్నాడు. ఇది సత్యమా, అది సత్యమా? అప్పుడు స్టేజిపై చూచినది అది సత్యము. రాత్రి చూచినది అది సత్యము. పగలు చూచినది యిది సత్యము. ఈ సత్యమును ఆ సత్యమునకు అన్వయించదు. కనుక, ఇవి తాత్కాలిక సత్యములు. నిజము అని చెప్పరు. త్రికాలాబాధ్యం సత్యం. మూడుకాలములందు మారనిదే సత్యము. ఇట్టి సత్యతత్త్వము ప్రతి వ్యక్తి గుర్తించుటకు ప్రయత్నించాలి. సత్యమనగా అంతరార్థము ఏమిటి? ఇందులో మూడు అక్షరములుంటున్నాయి. సత్..ఇ..యమ్. సత్ అనగా ప్రాణమని అర్థము. 'ఇ' అనగా అన్నము అని, 'యమ్' అనగా సూర్యుడు. ప్రతి మానవునికి ఆహారము అత్యవసరము. ప్రాణము కలిగిన ప్రతి వ్యక్తికి అత్యవసరము అన్నము. అన్నము ప్రసాదించేవాడు సూర్యుడు. సూర్యుని వల్ల అన్నము వండుకొని అన్నము ద్వారా జీవుల్ని బ్రతికించుకొనుటమే మానవత్వముయొక్క కర్తవ్యము. ప్రాణము, సూర్యుడు మారనివారు. ఇవి సత్యస్వరూపమును ధరించినవి. మరొక పదముతో విచారించినప్పుడు 'సత్య' రెండక్షరములందు మూడక్షరములు యిమిడి ఉంటున్నాయి. స..త..య. మూడు అక్షరములను తిప్పి మనము పలికినప్పుడు యతస. 'య' అనగా యమనియమాదులతో తపస్సు ఆచరించినప్పుడు, 'స' అనే సత్యస్వరూపుని పొందవచ్చు అని. యమనియమాదులంటే ఏమిటి? ఇంద్రియనిగ్రహము గావించుకోవాలి.

తపస్సు అంటే ఏమిటి? తల క్రింద పెట్టి కాళ్లు పైన పెట్టి యోచించటం కాదు తపస్సు. తపస్సనగా త్రికరణ శుద్ధియే.

సంకల్పరాహిత్యమే శాంతి

మానవత్వములోనున్న ఎన్నో శక్తులను మనము గుర్తించుకోలేకపోతున్నాము. ప్రతి అణువునుండి ఘనము వరకు దివ్యత్వము వ్యాపించి ఉంటున్నది. ప్రతి ఘనము అణువులయొక్క చేరికయే. ఇటువంటి దివ్యత్వమును మనము తెలివితేటలు కలిగి, విద్యాబుద్ధులు కలిగి, మానవత్వములో ఉండి గ్రహించుకోలేకపోతున్నాము. ఈనాడు లోకములో విద్యలలో ప్రాకృతమైన, బాహ్యమైన వాటినే మనము విచారిస్తున్నాము. మానవత్వముయొక్క గమ్యము ఏమిటి? ఆనందము ఎక్కడనుండి అనుభవిస్తున్నారు? ఇది దైవమునుండే ఆవిర్భవిస్తున్నది. మనము happiness అంటున్నాము.happiness is union with god. ఈ god. ఎక్కడ? సర్వత్ర ఉన్న దైవత్వమును అన్వేషణ చేయటం ఎక్కడ? నీవే దైవము. కేవలము దేహాభిమానం కలగటం చేత మానవుడుగా భావిస్తున్నావు. దేహము నీటి బుడగ. మనస్సు పిచ్చి కోతి. ఈ రెండూ నెగిటివ్స్. మనము దేనిని అనుసరించాలి? conscience ని అనుసరించాలి. ఇదే నిజమైన తత్త్వము. ఈ conscience సత్యమునే బోధిస్తుంది. ఇట్టి సత్యమును మనము తెలుసుకొనుటకు తగిన కృషి చేయాలి. రాగద్వేషాదులతో దూషితముగాని హృదయము, అసత్యాదులతో దూషితముగాని వాక్కును, హింసాదులతో దూషితముగాని కాయమును మనము అనుభవించినప్పుడే దివ్యత్వము సాక్షాత్కరిస్తుంది. కానీ, ఈనాడు శాంతి లేదు. ఎందుకు శాంతి లేదు?

దుష్ట సంకల్పములచేత దుష్టుడగును<br>
సత్యసంకల్పములచేత సాధువగును<br>
సకల సంకల్ప రహితుడే శాంతినొందు

ఏ సంకల్పములు లేకుండా పోవాలి. అప్పటి సంకల్పములు అప్పటికే అనుభవించాలి. ఈ సంకల్పముల చేరికయే మనస్సుయొక్క స్వరూపము. కనుక, సంకల్పములను అరికట్టుకొన్నప్పుడు మనసు సులభముగా అరికట్టుకోవచ్చు. దీనినే less luggage more comfort, make travel a pleasure. ఈనాటి మానవునికి మితిమీరిన కోరికలు అభివృద్ధి అవుతున్నాయి. ఈ కోరికలు క్రమక్రమేణా తగ్గించుకోటానికి ప్రయత్నించాలి. ఈ కోరికల వలనే మానవుడు అశాంతికి గురౌతున్నాడు. కనుక, అవసరమైన కోరికలను మాత్రమే మనము పరిమితము చేసుకోవాలి.

సత్యంతో సత్సంగం

సమాజములో మనము జీవించే సమయములో నైతికంగా, ధార్మికంగా, ఆధ్యాత్మికంగా జీవించాలి. దీనినే పవిత్రమైన వేదము అనేక రూపములలో ప్రబోధిస్తూ వచ్చింది. 'సత్యం బ్రూయాత్', ఇది నైతిక గౌరవమునందిస్తుంది. నైతిక గౌరవము ఈనాడు మానవుడు కోల్పోయాడు. కారణం ఏమిటి? సత్యమును మరచిపోవటం చేత నైతిక విలువలు తరిగిపోతున్నాయి. రెండవది ధార్మికమైన సత్యము. 'ప్రియం బ్రూయాత్'. ఈ సత్యముకూడా ప్రియమైనమాటలలో చెప్పాలి. కఠినమైన పదములతో సత్యము చెప్పకూడదు. 'న బ్రూయాత్ సత్యమప్రియం' ఆధ్యాత్మిక విలువ. ప్రీతి కలుగుతుంది కదాయని అసత్యము చెప్పకూడదు. ఈ మూడు గుణములు ఈనాడు మానవుడు మరచిపోయాడు. సమాజములో ఎక్కడ చూచినా సత్యము కరవైపోయింది. ప్రియమైనదే సత్యమైనదని గుర్తించుకోలేకపోతున్నారు. ఎదురు బోర్డులో కనిపిస్తున్నాది.truth is god.love is god. ఈ రెండూ లేవు ఈనాడు. బయట బోర్డులో కనిపిస్తున్నాయిగానీ నీ హృదయపు బోర్డులో కనిపించాలి. మంచిగానీ, చెడ్డగానీ reflection of the innerbeing. మనము హృదయము లోపల ప్రతిష&ఠ చేసుకోవాలి. అప్పుడే బాహ్యమైన జగత్తునందు గౌరవమును పొందగలము.

సామాజిక జీవితము అభివృద్ధి పరచుటకు ఒకవిధమైన ప్రియము ఉండాలి. మానసిక శక్తులు అభివృద్ధి పరచుకొనుటకు సత్యము ఉండాలి. సత్యము మహా శాశ్వతమైనది. దాచితే దాగేది కాదు. మార్చితే మారేది కాదు. ఎప్పటికీ మారక, తూలక, కాలక, శాశ్వతముగా ఉండేదే సత్యము. ఈనాటి మానవునియందు ఈ సత్యము ఎక్కడా కనిపించటం లేదు. ఇంక దైవత్వము ఏరీతిగా మీరు అనుభవించగలరు? సత్సంగములో మనము ప్రవేశించాలి. ఈ సత్సంగములో మనము ప్రవేశించినప్పుడు ఈ పవిత్రమైన భావములు జ్ఞప్తికి వచ్చి ఆచరణలో పెట్టుకొనుటకు వీలవుతుంది. అన్నింటికి కాలము చాలా ప్రధానము. ప్రమాణము.

*భగవంతుడు కాలస్వరూపుడు, కాలాతీతుడు*

యువతీయువకులారా! ఈనాడు కాలస్వరూపుడైన భగవంతుని మనము వ్యర్థము చేస్తున్నాము. 'కాలాయనమః , కాలకాలాయనమః' సర్వమూ కాలములో యిమిడి ఉంటున్నాది. మీరు యిక్కడికి వచ్చి అప్పుడే నాలుగు దినములైంది. ఇదంతా కాలముతో ఏర్పడినదే కదా! కాని, వ్యక్తిత్వము ఒక్కటిగానే ఉంటుంది. కాలమార్పు చేత అనేక రూపములు మారుతుంటుంది. పుట్టిన తక్షణమే child అంటారు. పది సంవత్సరములకు boy అంటారు. ముప్పది సంవత్సరములకు boyఅంటారు. డెబ్బదిఐదు సంవత్సరములకు grandfather అంటారు.child,boy,boy,grandfather అంతా ఒక్కడే. అన్నింటికీ కాలమే ప్రధానము. కనుక, కాలమును వ్యర్థము చేయరాదు. time waste is life waste.time is god. don't waste time.ఈవిధమైన తత్త్వము ఈనాటి విద్యార్థులలో చాలా అపురూపంగా కనిపిస్తుంది. అధిక భాషణచేత మనము కాలమును వ్యర్థము చేస్తున్నాము. అధిక భాషణచేత మన శక్తి నిర్మూలమవుతున్నది. ఒక చిన్న ఉదాహరణ. రేడియోలో ఒక స్టేషను పెట్టుకున్నాము. అర్థగంట పాటలు విన్నాము. అయితే ఈ అర్థగంట రేడియో పెట్టుకోటం చేత ఎన్ని యూనిట్లు కరెంటు ఖర్చయింది? అదేవిధముగా మన దేహమే ఒక రేడియో. మన మాటలు, పాటలు ట్యూనింగు. దీని వలన మన ఎనర్జీ ఎంతో ఖర్చైపోతున్నది. మంచికి energy use చేస్తే ఫరవాలేదు. దుష్టపలుకులచేత, దుష్టచేష్టలచేత మన energy ని waste చేస్తున్నాము. తద్వారా జీవిత ప్రమాణము తగ్గిపోతున్నది. మనలోనున్న మంచి బుద్ధులు ఎక్కడా లేవు. ఇలాంటి మంచిబుద్ధులు, మంచిగుణములు ఉండినప్పటికీ మనము సద్వినియోగము చేసుకొనలేక పోతున్నాము. దీనికి మూలకారణము సత్యప్రేమలు మనలో సన్నగిల్లిపోతున్నాయి. కనుక, సత్యమును, ధర్మమును ఆచరణలో పెట్టాలి. అనేకమంది సత్యధర్మముల ప్రచార నిమిత్తమై కొన్నిరకములైన ప్రయత్నములు చేస్తున్నారు. లేని వస్తువుకు ప్రచారము చేయాలి. సర్వత్ర ఉండిన సత్యధర్మములకు ప్రచారము ఎందుకు? ప్రచారము కంటె ఆచరణ అత్యవసరము. మనము ఆచరణలో ఉంచాలి. ప్రాచరము చేసి కాలము వ్యర్థము చేయటము నాకు యిష్టము లేదు. మనము ఒక్కదానిని ఆచరిస్తే చాలు. ప్రాచారము కేవలము క్వాంటిటీ. కానీ, ఆచరణ క్వాలిటీ. క్వాంటిటీ ముఖ్యము కాదు. క్వాలిటీ ముఖ్యము. ఆచరణలో కొద్ది భాగమునైనా పెట్టినప్పుడు అదియే మనకు ఆదర్శముగా నిలుస్తుంది. ఈనాటి మానవుని మనస్సు మహా వికార రూపమును ధరిస్తున్నది. ఈ వికారమైన మనస్సు విచారమునే అందిస్తుంది. మానవత్వమును వినాశము చేస్తుంది. దివ్యమైన ఆత్మతత్త్వమును విచారణ చేయాలి. విచారణ చేసిన దానిని ఆచరణలో పెట్టాలి.

*జీవుడు, దేవుడూ ఒకటే*

యువకులారా! మీరు చదివి అనేకవిధములైన ఉద్యోగములలో ప్రవేశించి ధనము సంపాదిస్తున్నారు. అయితే ఈ సంపాదించిన ధనము ఏవిధంగా వినియోగిస్తున్నారు అని ఎవరికి వారు ప్రశ్నించుకోవాలి. సద్వినియోగం చేస్తున్నానా? దుర్వినియోగం చేస్తున్నానా? celing on desires లో నాలుగు భాగములుంటున్నాయి. don't waste food. food is god.

don't waste time, time is god.
dont' waste money, misuse of money is evil.
don't waste energy. ఇవన్నీ చాలా విలువైనవి.
see no evil, see what is good.
talk no evil talk what is good.
hear no evil, hear what is good.
think no evil think what is good.
do no evil, do what is good.

ఇవి నిజముగా యువకులు చేయవలసిన పవిత్రమైన కర్మలు. పెద్ద శ్రమ పడనక్కరలేదు. మీ రిపోర్టులో చెప్పారు,' ధ్యానము చేయండి. భజనలు చేయండి. పల్లెలకు వెళ్ళండి, సేవలు చేయండి' అని. ఇవన్నీ శ్రమలతో కూడినవే. ఏ శ్రమలు లేకుండా ఏ పని చేసినా ఏ మాటలు చెప్పినా, ఏ స్థానమునకు వెళ్ళినా సర్వమూ 'భగవత్ప్రీత్యర్థ'మనే భావమును హృదయములో ప్రతిష్ఠ చేసుకోవాలి. ఆవిధమైన భావనతో చేసినప్పుడు ఏ సాధనా అవసరము లేదు. అయితే పవిత్రమైన భావము అంత సులభంగా మనకు రాదు. కనుక, జపము, ధ్యానము, భజన యిత్యాది సత్కర్మలు ఆచరించాలి. మెడిటేషన్ అంటే ఏమిటి? ఈనాడు మెడిటేషన్ అనే పదములో అనేక మార్పులు కలుగుతున్నాయి. మన జీవితమే ఒక మెడిటేషన్. నడిచే సమయంలో త్రోవను చూచుకోకుండా నడిస్తే ఏక్సిడెంటుకి గురైపోతాం. walking, reading, talking, writing అంతా concentration, meditation way of life. ఇది క్రొత్తగా ఆచరించేది కాదు. కొత్తగా మనం సంపాయించేది కాదు. మన జీవితములో ప్రధానమైన విలువగా వుంటున్నది. నీవు వస్తువుపై meditate చేస్తున్నావు. రోడ్డుపై meditate చేస్తున్నావు. విషయములపై meditate చేస్తున్నావు. దీనినే గాడ్‌వైపు తిప్పు. మార్పు కలుగుతుంది. work will be transformed into worship. అదే meditation. నీ దృష్టిని, నీ భావమును ప్రకృతినుండి పరమాత్మవైపు తిప్పు. work వేరు worship వేరు కాదు. ప్రకృతి వేరు పరమాత్మ వేరు కాదు. జీవుడు వేరు దేవుడు వేరు కాదు. రెండూ ఒక్కటే. reaction, reflection and resound.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

మానవత్వములో దైవత్వము యిమిడి ఉంటున్నది. దైవత్వము కోసమని మనం ఎక్కడకో వెతకనక్కరలేదు. తనయందే అట్టి దైవత్వమున్నదనే విశ్వాసము అభివృద్ధి పరచుకున్నప్పుడు నీవు తప్పులు చేయటానికి యేమాత్రమూ పూనుకోవు. కనుక, ఆ విశ్వాసము ఈనాడు పెంచుకోవాలి. ఆ విశ్వాసమే మన శ్వాసగా ఉండాలి. 'శ్రద్ధావాన్ లభతే జ్ఞానం'. ఈ శ్రద్ధను మనం అభివృద్ధి పరచుకున్నప్పుడే జ్ఞానం మనలో ఆవిర్భవిస్తుంది. దైవత్వము మనయందే ఉన్నదనే సత్యమును మొట్టమొదట విశ్వసించండి. ఈ విశ్వాసము లేక మనము ఏ పనియందు విజయము పొందలేము. ఇప్పుడు ఈ భవనము కనిపిస్తున్నది. ఈ భవనమునకు ఏది ఆధారము? పునాది ఆధారము. అయితే ఈ భవనమునకు అనేక అలంకారములు చేస్తున్నాముగానీ పునాదికి చేయటం లేదు. భవనమును ఆకర్షణీయంగా చేస్తున్నాము. దీనినే అనేక రకములైన మార్పులుగా, కూర్పులుగా చేస్తున్నాము. కనిపించని పునాదులకు యేమాత్రమూ అలంకారములు చేయటం లేదు. ఈ పునాది బలముపైనే ఈ భవనం నిల్చి ఉంది. ఈ భవనమునకు గోడలు కట్టుకుంటూ వచ్చాము. గోడలు లేక కప్పు వేయలేము. కప్పు లేక మనము యిక్కడ నివసించ లేము. కనుక,

self confidence foundation,
self satisfaction walls,

self sacricefice roof,
self realisation life.
ఒకదానికొకటి self confidence లో యిమిడి ఉంటున్నాయి. ప్రతిదానికి I, I అంటున్నాము. I అంటే ఎవరు? this is my body, this is my head, this is my hand, my leg. who am i? నీవు ఎవరో ప్రత్యేకంగా ఉన్నావు. this is my body అంటే i am not the body, the body is seperate from me. ఇక్కడ ప్రశ్న వేసుకోవాలి. ఇది నా దేహమే, రెండుగా ఉంటున్నది. నా..దేహము. నా దేహమని తిరిగి నేనే దేహమంటున్నావు. రెండు రకములైన I లు వేదాంతములో విచారణ చేయాలి. ఏకాక్షర I. eye మూడక్షరముల ఐ. ఏకాక్షర I ఆత్మ. దేహానికి ఉపయోగపెట్టవద్దు. I ఆత్మతత్త్వమే. you are the master. body, mind, senses యివన్నీ పనిముట్లు. ఈ పనిముట్లను ఉపయోగించుకోవాలి. దేహము ఒక పనిముట్టు. దీనికి గౌరవము కలిగించే క్రియలాచరించు. మనస్సు ఒక పనిముట్టు. సరైన సద్బుద్ధినందించే విధముగా ప్రవేశపెట్టు. మనస్సు నుండే అన్నీ ప్రవేశిస్తున్నాయి. ఈ mind thoughts నుండి రూపము పొందుతున్నది. ఇది ఒక వస్త్రము. వేదాంత పరిభాషలో this is bundle of threads. not threads, cotton. cotton, thread, cotton. అదేవిధముగా you are not one person but three. the one you think you are is physical body. the one others think you are is mental body. the one you really are is aathma. దీనిని మర్చిపోతున్నాము మనము. ఈనాడు artificial ని attract చేస్తున్నాము. అందువల్లనే మన హృదయములో నెగిటివ్ thoughts వస్తున్నాయి. ఈ నెగిటివ్ thoughts ని దూరం చేయాలి. పోజిటివ్ thoughts పెంచుకోవాలి. అప్పుడు మానవత్వము సార్థకమౌతుంది. దీనిని ఎట్లా తీసుకోవాలి? ఇంగ్లీషులో MAN అంటారు. M అనగా mind మాయ. A అనగా ఆత్మతత్త్వమును గుర్తించాలి. N అనగా నిర్వాణము. మోక్షము. మానవత్వమును విచారణ చేసి మాయను వశపరచుకున్నప్పుడు ఆత్మతత్త్వము అర్థము చేసుకున్నప్పుడు నిర్వాణముతో సార్థకమైపోతుంది. ఈ నిర్వాణముకోసమని బుద్ధుడు అనేక సాధనలు చేస్తూ వచ్చాడు. కట్టకడపటికి యేమనుకున్నాడు? అంతా నాలోనే ఉంది. నేను యింత కాలము వ్యర్థము చేసుకున్నానే అని విచారించాడు. సర్వము మానవుని యందే ఉంటున్నది. పశుత్వముకూడా మానవత్వమందే ఉంటున్నాది. కానీ, ఈనాటి మానవుడు తన తత్త్వము తాను మరచిపోయాడు. లోకములో ఏ దేశము పోయినా ప్రతి పదార్థము వెల పెరిగిపోతున్నది. చిన్న పదార్థముకూడా ఎంతో విలువగా మారిపోయింది. ఈనాడు విలువ పోయినది ఏ పదార్థములో? మానవునిలో విలువ పోయింది. మానవుడు విలువ పోగొట్టుకొనటం చేత మానవుని విలువ జగత్తులో యేమాత్రము కనిపించటం లేదు.

*పంచప్రాణములు...పంచవిలువలు...పంచభూతములు*

మానవునికి పంచ ప్రాణములుంటున్నాయి. ఈ పంచ ప్రాణములంటే ఏమిటి? ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన. ఇవి పంచప్రాణములనుకుంటున్నారు. కానీ, అవి కాదు మన ప్రాణములు. సత్యము, ధర్మము, శాంతి, ప్రేమ, అహింస యివే మన పంచ ప్రాణములు. పంచ ప్రాణమలు భౌతికమైనవి కావు. ప్రతి వ్యక్తి సత్య ధర్మ శాంతి ప్రేమ అహింసలను పంచ ప్రాణములుగా భావించాలి. సత్యము మనలో లేకపోతే ఒక ప్రాణము పోయిందని భావించాలి. right action మనలో లేకపోతే రెండవ ప్రాణం పోయిందనుకోవాలి. ఈవిధంగా ఒకదాని

తరువాత ఒక ప్రాణం పోతుంటే యింక మిగిలేది ఏమిటి? నీవు ఒక dead body గా తయారౌతావు. ప్రపంచములో ఒకదానికొకటి చాలా వెల్తిగా మారిపోవాలి. అప్పుడే సర్వవ్యాపకత్వము పొందటానికి వీలవుతుంది. దీనికి ఉదాహరణము. భూమి ఉంటున్నది. భూమిలో శబ్ద స్పర్శ రూప రస గంధాదులు పంచభూతములుంటున్నాయి. ఈ పంచభూతములు ఉండటంచేత భూమి బరువై ఒక దగ్గర పడి వుంది. ఇందులో ఒక భూతము కొంచెం ప్రక్కకు పోయింది. ఏమిటది? గంధము. అప్పుడు భూమినుండి జలము ఆవిర్భవించింది. ఎప్పుడు జలము ఏర్పడిందో కదలిక యేర్పడిపోయింది. తదుపరి జలమునుండి అగ్ని బయలుదేరింది. అగ్ని దగ్గరకు వచ్చేటప్పటికి రెండు గుణములు తగ్గిపోయినాయి. గంధము, రసము పోయినాయి. మూడవది వాయువు. గాలిగా మారినప్పుడు భూమినుండి పైకి వచ్చేసింది. మూడు గుణములు పోయినాయి. గంధము, రసము, రూపము పోయినాయి. తదుపరి ఆకాశము. ఒక్క శబ్దముచేత మాత్రమే నిల్చివుంది. తరువాత శబ్దముకూడా ఆగిపోయింది. గుణములుండినంత వరకు భూమి విశాలమైనదిగా బరువుగా కనిపించింది. గుణములు శూన్యమయ్యేటప్పటికి సర్వత్రా వ్యాపించిపోయింది దైవత్వము. దైవత్వము గుణాతీతమైంది. ఇట్టి గుణాతీతమైన దైవత్వము సర్వత్ర వ్యాపించి వున్నది.

ఈనాటి modern boys questions వేస్తారు. ఎక్కడున్నాడు దేవుడు? చేతికి చిక్కాలి. నీ చుట్టూ గాలి వుంది. ఉన్నదని నీవు విశ్వసిస్తున్నావా? విశ్వసించక తప్పదు. గాలి లేక నీవు ఎట్లా ఉన్నావు? ఆ గాలిని నీవు చూడగలుగు తున్నావా? చూడటం లేదు. గాలిని నీవు పట్టగలుగుతున్నావా? వీలు కాదు. కానీ, గాలి ఉన్నదని విశ్వసిస్తున్నావు. సర్వత్రా ఉంటున్నాడు, దైవము కంటికి కనిపించడు. చేతికి చిక్కడు. అయితే అది లేనిదే నీవు లేవు. దైవమే లేక నీవు లేవు. ఆ దైవత్వము ఒక శక్తితో కూడినది. అదే consciousness అంటారు. సర్వత్రా ఉంటున్నది. ఏవిధమైన సంగముచేత, ఏవిధమైన పరికరములచేత, ఏవిధమైన ప్రవర్తనలచేత జీవతత్త్వము అర్థము చేసుకుంటామో దానిని మొట్టమొదట తెలుసుకోవాలి. ఉపమానము.. ఆక్సిజను ఉంటున్నది. హైడ్రోజము ఉంటున్నది. ఈ రెండూ నిప్పుతో సమానమైనవి. అగ్నిచేత ముట్టిస్తే రెండూ మండిపోతాయి. మండే శక్తి రెండింటియందు ఉంటున్నది. ఎంత వరకు? రెండూ వేరువేరుగా ఉండేవరకు మండే శక్తి వుంటున్నది. రెండూ కలిపితే జలముగా తయారౌతుంది. ఆ జలముచేత నిప్పును ఆర్పవచ్చు. నిప్పును పుట్టించేది, నిప్పును ఆర్పివేసేది అదే. రెండు ఒక దానిలో ఒకటి యిమిడి వుంటున్నాయి. అదే విధముగా consciousness సర్వత్రా ఉంటున్నాది. మానవునియందు వుంటున్నది. అన్ని జీవరాసులయందు చైతన్యము వుంటున్నది. అయితే ఈ క్రిమికీటకాదులకు, పశుపక్షి మృగాదులకు తమయందు ఈ consciousness వున్నదని తెలియదు. ఒక్క మానవుడు మాత్రమే తనలో ఈ consciousness వున్నదని గుర్తించ గలుగుతున్నాడు. ఇట్టి గుర్తించే శక్తి కల్గినవాడే దివ్యత్వము పొందినవాడు. ఈ consciousness నుండి conscious వచ్చింది. ఇది యింద్రియముల ద్వారా వచ్చింది. ఈ consciousness, conscience, conscious మూడూ ఏకాత్మ తత్త్వములే. ఈవిధమైన మూడు అవతారములతో కూడినదే మానవత్వము.

*దేహాత్మభావం విసర్జించాలి*

దేహాత్మభావము మొట్టమొదట అర్థము చేసుకోవాలి. క్రమక్రమేణా దేహాత్మభావము విసర్జించాలి. మనస్సు తత్త్వము పరిశీలించిన తరువాత ఆత్మతత్త్వములో ప్రవేశించాలి. మనస్సు అంత సులభముగా చిక్కదు. చెప్పానుగా, ఈ వస్త్రమునకు దారముల చేరిక వున్నదని. ఇదే మనస్సు స్వరూపము. మొట్టమొదట thoughts గా రూపొందుతుంది. ఈ thoughts నుంచి desires వస్తుంది. desires చేరికే mind గా మారిపోతుంది. మనసును నిర్మలము గావించాలంటే మనము యేమి చేయాలి? desires ను తగ్గించుకోవాలి. క్లాత్ లేకుండా చేయాలంటే దారములు లేకుండా చేయాలి. దారములు తీసివేస్తే క్లాత్ లేదు. డిజైర్సు తీసివేస్తే మైండ్ లేదు. కాబట్టి, డిజైర్సుకి థాట్స్ కావాలి. కనుక, థాట్స్‌కి చోటివ్వకుండా చూడాలి. bad thoughts ఏదేని

పొందుతాయో అదే స్వరూపము మనం పొందుతాము. red threads అయితే red cloth గా వుంటుంది. black threads అయితే black cloth గా వుంటుంది. కనుక, మనలో మాలిన్యమైన మైండ్ కలిగిందంటే మన thoughts మాలిన్యంగా వుంటాయి. కనుక, bad thoughts కి మనము ఏమాత్రము అవకాశము యివ్వకూడదు. అలాంటి సమయములో self enquiry చేయి. is it good or bad? is it right or wrong? ఈ discrimination ప్రయత్న పూర్వకంగా చేయి. నీవు చేసినది తప్పు అని నీ మనస్సుకే తోస్తుంది. నీ conscience నీకు సత్యమునే చెబుతుంది. తప్పని తెలిసినప్పుడు ఎందుకు దీనిలో ప్రవేశించాలి? మనస్సుకు నచ్చని పనుల్లో నీవు యేమాత్రమూ ప్రవేశించకు. సత్యమార్గములో ప్రవేశించు. నీవు సత్యము పొందుతావు. మన action బట్టి మన జీవితము ఆధారపడి వుంటుంది. సాకారము, నిరాకారము రెండింటి ఏకత్వమే మానవాకారము. ఇప్పుడు సాకారము అంటే ఏమిటి? ఐస్ గడ్డ వుంది. సాకారముగా కనిపిస్తున్నాది. సాకారమనే ఐస్ గడ్డ నిరాకారమనే జలములో చేరి వుంటున్నాది. నిరాకారమనే జలము లేక సాకారమనే ఐస్ గడ్డ లేదు. సాకార నిరాకారములు రెండూ ఏకత్వమే అనే సమత్వమును మనం పెంచుకోవాలి. తద్వారా మనం నిర్వాణము పొందుతాము.

*విజ్ఞానశాస్త్రంతో ఇంద్రియలోలత్వం*

విద్యార్థులారా! యువకులారా! యువతులారా!

ఈనాడు దేశమును పవిత్రమైన రీతిగా తీర్చిదిద్దాలంటే దీని సమర్థత మీకే ఉంటున్నది. ఈనాడు ప్రపంచములో వ్యాపించిన అశాంతినంతా నిర్మూలము గావించే శక్తిసామర్థ్యములు మీయందే కల్గి వుంటున్నాయి. ఈనాడు దేశమును కాదు మనము కాపాడవలసింది, సత్యధర్మములనే. సత్యధర్మములను కాపాడితే ఆ సత్యధర్మములే దేశమును కాపాడతాయి. సత్యధర్మములను కాపాడే శక్తిసామర్థ్యములు యువతీయువకులందే ఉంటున్నాయి. ఈ సత్యమును మీరు చక్కగా ఆచరణలో పెట్టి, ఆచరణ ద్వారా యేర్పడిన ఆనందము అందరికీ పంచి తద్వారా ఆధ్యాత్మిక తత్త్వము అభివృద్ధి చేయించాలి. ఈనాడు దేశములో ఆధ్యాత్మిక తత్త్వమంటే హాస్యాస్పదముగా కనిపిస్తున్నది. కారణం ఏమిటి? ఈనాడు సాంకేతిక విజ్ఞాన శాస్త్రము అభివృద్ధి చెందింది. అంతా టెక్నాలజీ అని మీరు భావిస్తున్నారుగానీ ట్రిక్‌నాలెడ్జి. దీనివల్లనే మన జీవితమంతా పోతున్నది. అప్పటికప్పుడు ఆనందమునందించే రీతిగా మనము భావిస్తున్నామేగానీ దీని ద్వారా ఎంతో ప్రమాదములు సంభవిస్తున్నాయి. మన పూర్వీకులు ఏవిధంగా బ్రతికారు? మన పూర్వీకులు ఏవిధమైన శాంతిసంతోషములు అనుభవించారు? ఆనాడు వారు అశాంతి అంటే ఏమిటో ఎరుగరు. భయమంటే ఏమిటో తెలియదు. కారణము ఏమిటి? సత్యధర్మములను ఆశ్రయిస్తూ వచ్చారు. ఈ రెండింటినీ మనము ఆశ్రయించినప్పుడు భయమనేది మనలో ప్రవేశించుటకు వీలు లేదు. ఈనాడు ఎంత మేధావి అయినా, ఎంత తెలివితేటలు కలవాడైనా, ఎంత విద్యావంతుడైనా క్షణక్షణమునకు భయము, భయము. ఈ సైన్సువిజ్ఞానము చాలా పెరిగిపోయింది. సైన్సు పెరిగి ఎంత పైకి పోయిందో sense అంత క్రిందికి దిగజారిపోయింది. సైన్సుపెరిగింది మీరు చూస్తున్నారు గానీ sense ఎంత లోక్లాస్‌కి దిగజారిపోయిందో మీరు యోచన చేయటం లేదు. ఈ సైన్సుకు ఆధ్యాత్మికమునకు ఉన్న వ్యత్యాసము మీరు గుర్తించాలి. ఆధ్యాత్మికము full circle. ఎక్కడ బయలుదేరిందో తిరిగి అక్కడికే పోయి నిల్చిపోతుంది. అది పూర్ణముగా ఉంటుంది. సగము తుడిచివేసినప్పుడు semi circle C ఆకారములో ఉంటుంది. ఈ semi circle C ను సైన్సు అన్నారు. ఒక దగ్గర బయలుదేరి మరొక దగ్గర నిల్చిపోతున్నది. తిరిగి చేరటం లేదు. మధ్యలో అగాధమైన అశాంతి యిమిడి ఉంటున్నది. ఈ అశాంతికి మూలకారణము ఈ సైన్సే. సైన్సు అంటే అనేకమంది పొగుడుతూ కొనియాడుతుంటారు. దేనికైనా పరిమితముంటున్నాది. సైన్సు పెరగటం మంచిదే. ప్రజలకు అనుకూల పరిచే విద్యా విధానము పెట్టటం మంచిదే. ఈ టెక్నాలజీ అంతా అవసరమే. కానీ మితిమీరి పోతున్నది. ఈ సైన్సు వల్ల ఏమి ఏర్పడిపోయింది?

ఆటంబాంబులు, హైడ్రోజను బాంబులు, స్టార్‌వార్సు యిలాంటివన్నీ అభివృద్ధి గావిస్తున్నారు. ఇవంతా చంపటానికి చేసే ప్రయత్నములే. భయమును అభివృద్ధి పరచే ప్రయత్నములే. కీడు కీటకమైనా చేస్తుంది. చంపటానికి యింత పెద్ద ప్రయత్నములు చేయవలెనా! ఇన్ని కోట్లు ఖర్చు పెట్టవలెనా! దీనికి ఖర్చు పెట్టే ధనము ప్రజలకు ఖర్చు చేస్తే ఎంత బాగుటుంది! ఒక దేశమువారు చేశారని యింకో దేశమువారు యింకో ఆటంబాంబు చేసేది. ఈవిధముగా సర్వము బాంబులతో నిల్చిపోతే ప్రపంచమే భస్మమైపోతుంది.

*ధర్మమే భారతీయుల ప్రధాన అస్త్రం*

చక్కని ఉపమానం. మహాభారతములో పాండవులున్నారు. ఇందులో పెద్దవాడు ధర్మజుడు. ధర్మజుని తరువాత భీముడు. భీముని తరువాత అర్జునుడు అర్జునుని తరువాత నకులసహదేవులు. ఈ ఐదుమందిలో మిగిలిన నలుగురూ ధర్మజుని అనుసరించేవారు. ఈనాడు ప్రపంచపోలికలను తీసుకుంటే బాంబులు అవి అభివృద్ధి చేసినవారు అమెరికావారు, రష్యావారు. అమెరికన్సు అర్జునుని వంటివారు. అనేక అస్త్రశస్త్రములను ధరించి ఒక్క తూరి భస్మము గావించే శక్తి అర్జునిలో ఉంది. భీముడు మంచి బలవంతుడు. భుజబలము, బుద్ధిబలము, గదబలము. వీటిని రష్యన్సుగా మనం భావించుకుందాం. భారతదేశము ఏమీ చేయలేదే అనుకుంటారు కదా! భారతదేశము ధర్మజునివంటివాడు. ఈనాడు మనము చేయవలసినది ఏమిటి? ధర్మాభివృద్ధి చేయాలి. ధర్మాన్ని మనము అభివృద్ధి చేస్తే భుజబలము, బుద్ధిబలము ఉండినవారు ధర్మజునికి శరణాగతులైపోతారు. మనము ఎవరినీ ఏవిధముగాను హింసించకూడదు. ఎవరినీ మనం బాధించకూడదు. ఆవిధమైన ధర్మము మనము అనుసరిస్తే మనకు ఏ బాంబులు అక్కరలేదు. ఏ అస్త్రశస్త్రములు అక్కరలేదు. ధర్మమే భారతీయుల ప్రధానమైన అస్త్రము. సత్యమే భారతీయుల కిరీటము. ఏ దేశము వారికైనా సత్యము, ధర్మము చాలా ప్రమాణము. అన్ని దేశముల వారికి సత్యము ఒక్కటే. సత్యమే truth. అమెరికన్ truth, రష్యన్ truth, పాకీస్తాన్ truth, ఇండియా truth, అని భేదముంటుందా? లేదు. సత్యము ఒక్కటే! ఏ భేదము లేదు. కానీ, అన్ని దేశముల వారు సత్యమును, ధర్మమును అనుసరించాలి. ఈ రెండింటినీ అనుసరిస్తే ఏవిధమైన కలతలు, కల్లోలములు ఉండవు. అన్ని దేశములు శాంతిగా వుంటుండాలి.

*శాంతి శారీరకం, మానసికం, ఆధ్యాత్మికం*

పిల్లలు అనేక పర్యాయములు చెబుతున్నారు. అర్థము తెలియకపోవచ్చు. భజన అయిన తరువాత శాంతి శాంతి శాంతి అని మూడు పర్యాయములు చెబుతున్నారు. అయితే నాలుగు పర్యాయములు ఎందుకు చెప్పకూడదు? రెండు పర్యాయములే ఎందుకు చెప్పకూడదు? మూడు పర్యాయములు చెప్పటములో నున్న అంతరార్థము గుర్తించాలి. మొదటి శాంతి శారీరక శాంతి. రెండవ శాంతి మానసిక శాంతి. మూడవ శాంతి ఆత్మశాంతి. మనకు శారీరక, మానసిక శాంతి ఉండి, ఆత్మశాంతి లేకపోతే ప్రయోజనం లేదు. ఆత్మశాంతి మానసికశాంతి ఉండి శారీరకశాంతి లేక ప్రయోజనం లేదు. ఆత్మ, దేహము మంచిగా ఉండి మానసికశాంతి లేకపోతే ప్రయోజనం లేదు. మూడుకూడా శాంతిగా ఉండాలి. కనుక, మనము మానసికశాంతి, దేహశాంతి, ఆత్మశాంతి మూడింటి నిమిత్తమై శాంతిశాంతిశాంతి అంటున్నాం. ప్రాచీనులు దేశ ఉద్ధారనిమిత్తమై, ధర్మస్థాపన నిమిత్తమై మిత భాషను ఉపయోగపెడుతూ వచ్చారు. ఎందుకోసం మితభాష ప్రవేశపెట్టారు? ఈ మితభాష వల్ల ధర్మము పోషించినవార మౌతాము. అధిక మాటలైతే ఈ మాటలలో కొంచెం అసత్యము ప్రవేశించవచ్చు. తక్కువ మాట్లాడినప్పుడు అసత్యమునకు అవకాశముండదు. కనుక, ఆ ఋషులు పవిత్రమైన మార్గములను సున్నితమైన రీతిలో ప్రవేశపెడుతూ వచ్చారు. అందుకనే less talk, more work. ఈనాడు మాటల చేతనే అనేక అసత్యములు ప్రవేశిస్తున్నాయి.

*ప్రేమయే ప్రాణం, దివ్యప్రేమయే పరమాత్మ*

అన్నింటియందు ఏది ప్రధానమైనది? ప్రేమ. ప్రేమ. ప్రేమ. ప్రేమతో చేతితో పని చేసినప్పుడు అది

ధర్మమైపోతుంది. ప్రేమతో హృదయముతో విచారణ చేసినప్పుడు శాంతి ఏర్పడుతుంది. ప్రేమచేత పలుకులు పలికినప్పుడు అవే సత్యమైపోతాయి. అన్నీ ప్రేమలో లీనమై ఉంటున్నాయి. ప్రేమ తత్త్వమును మనము చక్కగా గుర్తించాలి. ఆ ప్రేమయే ప్రాణము. ఆ ప్రేమయే పరమాత్మ. love is god, live in love. ఈవిధమైన పవిత్రమైన గుణములను మనము అర్థము చేసుకోలేక పోతున్నాం. ప్రేమను అనేక విధములైన మార్గములలో ప్రవేశపెట్టి కలుషితము చేసుకుంటున్నాము. ఎవరిని ఏవిధంగా ప్రేమించాలి? ఇదే సత్యాన్వేషణ. సత్యము ఒక్కటే కదా, దీని అన్వేషణ ఎందుకు చేయాలి? కన్నులు చూచాయి. ఎవరిని చూచాయి? తల్లిని చూచాయి. అవే కళ్లు భార్యను చూచాయి. అవే కళ్లు కుమార్తెను చూచాయి. అవే కళ్లు కోడలిని చూచాయి. చూచిన కళ్లు ఒకటే అయినప్పటికీ ఈమె తల్లి, ఈమె భార్య, ఈమె కుమార్తె, ఈమె కోడలు అనే విచక్షణా జ్ఞానము వలన వాని ప్రవర్తన మారిపోతున్నది. చూచినప్పుడు ఆమె పరస్త్రీయా లేక నా స్త్రీనా అనే విచారణ అక్కడ జరుగుతుంది. మన సోదరిని పరాయి పిల్లలు హాస్యము చేసినప్పుడు మనకెంత కష్టము వేస్తుంది? అదేవిధముగా నీవు పరాయి స్త్రీలను చూచినప్పుడు వారి సోదరులకు ఎంత కష్టము వేస్తుంది? ఈవిధమైన గుణమును మనము చక్కగా విచారణ చేస్తూ రావాలి. ఏ కష్టము మనకు జరిగినప్పుడు మనము ఎంత బాధ పడతామో ఆ కష్టము మరొకరికి జరగకూడదు అనే సత్యము గుర్తించాలి. ఏకాత్మ భావము పెంచుకోటానికి ప్రేమను సరైన రీతిలో ఉంచుకోవాలి. అయితే పిల్లలు మంచివారే. అయితే వాతావరణము బట్టి మార్పు చెందుతుంటారు. ఈవిధమైన సత్యతత్త్వము గుర్తించుకోలేకపోవటం చేత పెడమార్గము పడుతుంది. నీవు ఎలాంటి వారితో చేరతావో అలాంటి బుద్ధులు నీలో వస్తుంటాయి. అలాంటి వాడు నీవు అని భావించవచ్చు. దుస్సంగములో మనము యేమాత్రమూ చేరకూడదు. మనము దుస్సంగమునకు దూరమై సత్సంగములో చేరాలి. ఎవరు మంచి, ఎవరు చెడ్డ అని నిర్ణయించటం ఎవరి చేతా కాదు. దీనినే వేదాంతమందు సత్‌సంగము అన్నారు. సత్ అది అదే దైవము. దైవముతో మనము సంగము చేసుకోవాలి. అదే సత్సంగమంటే. కానీ, భక్తులు, భజనలు చేసేవారు వీరందరితో చేరటం కాదు. singers లో కూడా sinners ఉంటారు. ఎవరు మంచో, ఎవరు చెడ్డో చెప్పలేము. నీ హృదయములో దైవత్వముతో సంగము చేయి, అప్పుడే సరైన భావాలు వస్తుంటాయి. నేనే దైవము అనే సత్యము గుర్తించుకుంటే అదే సత్సంగము.

*ఒకే ప్రపంచము.. ఒకే మానవ కులం*

ఒకానొక సమయంలో గాంధీ విదేశములకు పోవాలని సంకల్పించుకున్నాడు. తల్లికి కష్టము వేసింది. విదేశములకు వెళ్లటానికి వీలుకాదంది. ఎంతో ఖర్చు చేశాడు. నేను ఎక్కువ విద్యను నేర్చుకోవాలన్నాడు. పోయే తీరాలన్నాడు. కానీ, తల్లి పోకూడదని మందలించింది. 'ఎందుకు పోకూడదు?' అన్నాడు. అయితే మొట్టమొదట ప్రోమిస్ చేసి వెళ్లమంది తల్లి. ఆమె ఏమని చేయించింది? మూడు రకములైన మకారములు ప్రోమిస్ చేయించుకుంది. మధుపానము యేమాత్రమూ చేయకూడదు. మాంసం యేమాత్రం తినకూడదు. మగువ సంపర్కము యేమాత్రము కూడదు. ఈ మూడింటిలో సరైన రీతిలో ఉంటే నీవు వెళ్ళు అంది. ఈ మూడింటియందు నాకు ప్రోమిస్ చేయమంది. అనగా బయటకు వెడితే వీరు ఏ సాంగత్యము చేరి ఏవిధంగా చెడిపోతారోననే భయము ఆనాటి తల్లులకు. కానీ, ఈనాటి తల్లులు ఆవిధంగా లేరు. 'నాయనా! ప్యాసైనావా, ఫారెన్ పోవటానికి టిక్కట్టు బుక్ చేయి' అంటారు. ఇంక పాస్‌పోర్టు, వీసాలకు తిరిగి తిరిగి పోతారు. నీ దేశములో నీవుండి నీ దేశమునకు నీవు సేవ చేయి. ఎక్కడ చేసినా సేవయే. ఈ దేశము ఆ దేశము అనే భేదము లేదు. ప్రపంచమంతా ఒక గృహమే. మానవులందరూ ఒక కులమే. ఏ విదేశీయులైనా కానీ అందరూ అన్నదమ్ములే. ఈ సత్యమును మనం చక్కగా గుర్తించుకోవాలి. దేశ భేదములను ఏమాత్రమూ పెట్టుకోకూడదు. అదే నేను ఖండిస్తూ వచ్చాను గోల్డుస్టెయిన్‌ను. 'రెండు వేలమంది డెలిగేట్లు వచ్చారు' అన్నాడు. ఈ రెండు వేలమంది విదేశములనుండి వచ్చిన వారే. ప్రపంచములో ఇండియా ఒక భాగమే కదా!

ఇండియన్ డెలిగేట్సు గురించి ఎందుకు చెప్పలేదు? అందరూ ఒక యింటివారే. ప్రపంచమనే పెద్ద భవనములో అమెరికా ఒక రూమ్, జపాన్ ఒక రూమ్, జర్మనీ ఒక రూమ్, ఫ్రాన్సు ఒక రూమ్, ఇండియా ఒక రూమ్, పాకిస్థాన్ ఒక రూమ్. రూములు వ్యత్యాసముగా ఉంటున్నాయి. కానీ, house is one. ఆవిధమైన ఏకత్వము మనము భావిస్తూ రావాలి. అందువల్లనే all are one, my dear son! be alike to everyone. ఎట్టి భేదములకు అవకాశము యివ్వకుండా చూచుకోవాలి. ఆవిధమైన సమత్వము మీరు ప్రచారము చేసి, సమత్వము మీరు అనుసరించి, ఆచరించి యితరులకు అందించుటకు పూనుకోవాలి.

*ప్రేమతో ఏకాత్మ భావన*

ఆధ్యాత్మికము ఒక religion కాదు. చాలామంది రిపోర్టులో religion అన్నారు. ఈ religion అనేది నాకు నచ్చదు. అన్ని దేశములకు ఆధ్యాత్మికము అవసరమే. to realise is religion అని. ఏమిటి ఈ religion లో realise చేసుకోటం? తనను తాను realise చేసుకోటమే. who am I? కానీ ఈ అర్థమును ఈనాడు ప్రపంచము తీసుకోటం లేదు. ఒక కులమునకు, ఒక మతమునకు సంబంధించినదిగా భావిస్తున్నారు. ముస్లిములు, హిందువులు, క్రిష్టియన్లు, పర్షియన్లు ఈవిధంగా ఉపయోగిస్తున్నారు. నాకు ఆ భేదము లేనేలేదు. అందరూ ఒక్కటే. ఇట్టి ఏకాత్మ భావము మనము పెంచుకోవాలి. ప్రేమతత్త్వము తీసుకుంటే ఏకాత్మభావము సులభంగా చేరిపోతుంది. ప్రేమ చేత ఈ భేదములే ఉండవు. ప్రేమ చేత ద్వేషములు రావు. ప్రేమ చేత అసూయలే ఉండవు. ఈనాడు అసూయ, ద్వేషముల చేత మానవత్వము యింత కృంగిపోతున్నది. మానవత్వము మనము పోషించుకోవాలంటే సత్య ధర్మ శాంతి ప్రేమ అహింసలను మనం పాటించాలి. ఈ గుణములు మానవతా గుణములుగా మనం భావించాలి. మానవులైనవారు మానవతా గుణములు లేకపోతే మానవులము ఎట్లా అవుతాము? మొట్టమొదట human value అనుకున్నప్పుడు ఆ value మనం పాటించాలి. ఆ value వుండినప్పుడే మనము మావులమైపోతాం. అది లేక మానవ శరీరమేగాని మనం మానవులము కాదు. ఈవిధంగా ఈ మూడు దినములు మీరు ఇక్కడ ప్రవేశించి ఎంతో ధనము వ్యయము చేసుకొని, ఎంతో కాలము వ్యయము చేసి మీరు ఎన్నో నేర్చుకోవలసిన అవకాశము ఉంటున్నాది.

*చెడ్డను వదలండి మంచిని తీసుకొనిపోండి*

యువకులారా! యువతులారా!

మీరు యిక్కడకు వచ్చినందుకు మీరు రెండు మాత్రము గట్టిగా చేయాలి. మీ దుర్గుణములు, దుష్ట ప్రవర్తనలు యిక్కడ వదలిపొండి. మంచి గుణములు, మంచి భావములు, మంచి కీర్తిని మీరు తీసుకొనిపొండి. నేను మిమ్మల్ని యేమీ కోరటం లేదు. చెడ్డ యిక్కడ వదలిపెట్టండి. మంచి తీసుకుపొండి. ఈ డెలిగేట్సు అనే దేహములకు ప్రశాంతినిలయం ఒక work shop. ఈ కార్లు చాలా చెడిపోయి వచ్చాయి. bolts, nuts, screws అన్నీ loose అయినాయి. colour పోయింది. ఈ work shop కి వచ్చినందుకు new bolts, new pins, new screws, new paint వేసుకొని కొత్త కార్లలా పోవాలి. రిపేరు కోసం వర్క్‌షాపు వచ్చి ఏ రిపేరు లేకుండా పోతే దీనివల్ల ప్రయోజనం ఏమిటి? పోయే సమయంలో మీ తేజస్సు, మీ ప్రవర్తన, మీ భావాలు మార్పుగా యితరులకు చూపించాలి. ఇప్పుడు మా boy చాలా newగా ఉంటున్నాడు modernగా లేదు. పవిత్రమైన భావములతో కూడివున్నాడని మీ తల్లిదండ్రులు ఆనందిస్తారు. మీరు పోయేటప్పటికి మీ ప్రవర్తన చాలా మార్పుగా కనిపించాలి. కేవలము అప్పటికప్పుడు మార్పు కనిపించి ప్రయోజమము లేదు. దానిని అట్లనే పోషించుకుంటూ పోవాలి. ఈవిధంగా పోషించుకుంటూ పోతే దేశమును ఉద్ధరించిన వారౌతారు. ఈ విశాల ప్రపంచమునకు మీరే నాయకులు. మీరు ధనము వ్యయము చేయకుండా, కాలము వ్యర్థము గావించకుండా మీరు సద్వినియోగపరచుకొని ప్రవర్తనలో మీరు సాధించాలి. ఎవరినీ కఠినమైన మాటలతో

బాధించకూడదు. you cann't always oblige, but you can speak always obligingly. ఇది మీరు మొట్టమొదట నేర్చుకోవలసినది. తల్లి వచ్చి ఎక్కడకు పోయినావు నాయనా అంటే no, no అని కఠినముగా చెప్పకూడదు. 'అమ్మా!నేను ఫలానా చోటుకు పోయాను' అని మధురముగా మాట్లాడు. తల్లికి ఎంత ఆనందమౌతుంది! ఏమి చేసి వచ్చావని తల్లి అడిగితే నీకేమీ సంబంధము లేదని కఠినముగా చెప్పకూడదు. ఈవిధమైన కఠినమైన మాటలతో తల్లిదండ్రుల మనస్సు కష్టపెడుతుంటాం. అలా పెట్టకూడదు.

మాతృదేవోభవ

తల్లి చాలా ప్రధానము. తల్లికి మొట్టమొదట gratitude చెప్పాలి. తల్లికి ఆనందమునందించాలి. దేనికోసం? నీ బ్లడ్, నీ దుడ్డు, నీ ఫుడ్ అంతా తల్లిదండ్రుల గిఫ్టే. ఆ తల్లిదండ్రుల gift అందుకొని వారికి gratitude అందించక యింక ఎవరికి gratitude అందిస్తావు? mother ని select చేసుకున్నది నీవు కాదు. నీకంటే ముందుగానే పుట్టింది. ఆమెకు నీవు గౌరవము నందించాలి. నీవు select చేసుకున్నది భార్యను మాత్రమే. ఆమె నీ తరువాత పుట్టినామె. నీ కంటె ముందు పుట్టింది తల్లి. నీ కంటె ముందు పుట్టిన తల్లికి gratitude యివ్వాలి. ఆమెనుండియే నీవు ఆవిర్భవించావు. ఆమెనే దైవత్వంగా స్వీకరించాలి. కనుక, సెలక్టు చేసుకున్న భార్యను, నిన్ను ముందు రక్షించిన తల్లిని సమానముగా చూచుకోకూడదు. అయితే personal విషయంలో నీ సంబంధము నీవు చూచుకోవచ్చు. కానీ, కుటుంబ విషయములో తల్లికి మొట్టమొదట గౌరవము. ఆ తల్లి శ్రమలకోర్చి నిన్ను యింత పెద్దవానినిగా చేసింది. కనుక, వేదాంతమందు, 'మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవో భవ, అతిథి దేవోభవ' అన్నారు. అందరికంటె మొట్టమొదట తల్లిని పెట్టారు. ఆ తల్లి లేక నీవు లేవు. కనుక, నీవు తల్లితో మృదుమధురంగా మాట్లాడటానికి ప్రయత్నించాలి. నీవు యిక్కడ నుంచి వెళ్లిన తరువాత యిక్కడి సమాచారము మధురమైన మాటలతో, వినయవిధేయతలతో తల్లికి చెబుతే ఆమె ఎంతో ఆనందిస్తుంది. మీరు మీ తల్లిదండ్రులతో మాత్రమే కాక మిత్రులతోను, బంధువులతోను సరైన మార్పు తెప్పించాలి. ఇదే నీవు చేయవలసిన సేవ. సేవ అంటే ఏమిటి? 'మంచిని పదిమందికి బోధించటమే సేవ'. మంచిని పదిమందికి చేయటమే సేవ. ఇది స్వామియొక్క ఆశయము. నాకింకేమీ అక్కరలేదు. కానీ యిక్కడ యింకో విషయము చెప్పాలి.

సన్యాసులకుకూడా విదేశాల మోజు

'భారత దేశమునుండి అనేక స్వాములంతా విదేశములకు వస్తున్నారు. స్వామీ! మా దేశమునకు రండి' అని చాలా మంది ఆహ్వానిస్తున్నారు. కానీ, నాకు అది యిష్టము లేదు. తన యింటిని తాను శుద్ధము చేసుకొని, తన యింటిని తాను చక్క చేసుకొని పరాయి యింటికి వెడితే వారు వినటానికి వీలవుతుంది. ఇండియాలో ఉంటుండి, ఇండియాలో వారికి తగిన శక్తి సామర్థ్యములనందించి తదుపరి మరొక దేశము వెళ్లాలి. ఇప్పుడు చాలా మంది స్వాములకు యిలాంటి భావము లేదు. ధనము కావాలంటే విదేశములకు పాస్‌పోర్టు తీసుకుంటారు. ముందు వీరంతా బిగ్గర్సా! లేక బెగ్గర్సా! మీరు యోచన చేసుకోండి. అమ్మలు, స్వాములు అందరూ వెడుతున్నారు విదేశములకు. స్వామి పేరు చెప్పుకొని అనేక రకములుగా భిక్షమెత్తుతున్నారు. ఇది చాలా తప్పు. ఇలాంటి వారిని మీరు ఎవరూ విశ్వసించకండి. స్వామికి ఎప్పుడూ అలాంటి ఆశ లేదు. కోరేది ఒక్కటే. మీరు మంచి అభివృద్ధికి రావాలి. దేశము బాగుపడాలి. ఈ విషయాన్ని మీరుకూడా ఆ దేశములలో చాటాలి. నిజంగా గొప్పవారైనప్పుడు నీ యింటిని నీవు చక్క చేసుకో. నీ దేశములో నీవు అనేకమందిని బాగుపరచు. ఆహా! ఈనాడు భారత దేశములో చిన్న విచిత్రము ఉంటున్నది. ఎవరైనా యింటి యజమానికి వడలో, పాయసమో తినాలని ఆశ పుట్టినప్పుడు యింటిలోకి పోయి భార్యతో చెబుతాడు. 'ఈ దినము మా పెదనాన్న తద్దినము. వడ, పాయసము చేయి' అంటాడు. అదేవిధంగా స్వాము

లెప్పుడు డబ్బులు కావాలంటే అప్పుడు అమెరికాకు, జర్మనీకి, ఇటలీకి బయలుదేరుతారు. ఇది చాలా తప్పు. స్వాములు చేయవలసిన పని కాదు యిది. పాముకు రెండు నాలుకలుంటాయి. దానిని విషసర్పమంటారు. నాకు ఒకే నాలుక. ఇలాంటి అసభ్యంగా, అసహ్యంగా ప్రవర్తించే వారికి ఏమాత్రము అవకాశము యివ్వకండి. పవిత్రమైన భావములుంటే వారు పోనక్కరలేదు. ఇతరులను యిక్కడకు రప్పించుకోవచ్చు. మీరందరూ ఎంతో ప్రేమతో యక్కడకు వచ్చి చేరారు. మీకు ఎవరు ఇన్విటేషన్ యిచ్చారు? మీ ప్రేమకొద్దీ యిక్కడకు వచ్చారు. బెల్లం దగ్గర చీమలు చేరినట్లు మీరు వచ్చి చేరారు. అదే విధముగా తీపి ఎరిగిన మీకు ప్రయాణములో శ్రమ ఉండదు. చీమలంతా బెల్లము దగ్గరకి రావాలిగానీ బెల్లము చీమల దగ్గరికి పోకూడదు. కాబట్టి, బెల్లము చీమల దగ్గరికి పోతుందంటే అది నిజమైన బెల్లము కాదు. artificial బెల్లము. అంతా artificial అయిపోయింది. grapes చూద్దామా అంటే plastic grapes. ఇవి grapes మాదిరే ఉంటాయి సాక్షాత్. కానీ, అందులో తీయని రసము ఎక్కడ చూచినా కనిపించదు. కమలములు చూద్దామా అంటే ప్లాస్టిక్ కమలములు. అందులో తేనెటీగలు వచ్చి వాలుతాయా! వాలటం లేదు. తెనె ఉండినప్పుడే తేనెటీగలు చేరుతాయి. తీపి ఉంటే అవే చేరుతాయి. పుష్పములు యేమాత్రమూ ఆహ్వానము చేయటం లేదు. తేనెటీగలు అవే వచ్చి చేరుతాయి. ఇదే నిజమైన ప్రేమతత్త్వము. ఈ ప్రేమను కోరిన మీరు ఈ ప్రేమతత్త్వంగా మారిపోవాలి. మీరు ప్రేమస్వరూపులుగా మారి ప్రేమచేత ఈ జగత్తులో అశాంతిని దూరం చేయండి. ఈ భయభ్రాంతులను దూరం చేయండి. ఏ దేశములో చూచినా law and order లేనే లేదు. మీ మీ దేశములలో మీరు ప్రవేశించి ఈ పవిత్ర భావములను ప్రచారప్రబోధలు సల్పి మీరు కూడా ఆనందమును పొందండి. నా పేరు కావాలని నాకు లేదు. మంచిని మీరు చేయండి. అప్పుడే మీరు మంచిని పొందుతారు. కనుక, పవిత్రమైన మానవత్వమును సార్థకము చేసుకోండి. సత్యధర్మములను మీరు అర్థము చేసుకొని సాధ్యమైనంత వరకు ఆచరణలో పెట్టండి.

(1997 జూలై 18వ తేదీ సాయీకుల్వంలో యువతీయువకులకు భగవాన్ బాబావారి దివ్యసందేశము)

......